అక్రమ అరెస్టులు హేయమైన చర్య

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బోస్

హిమాయత్‌నగర్, మార్చి 15: మల్కాజిగిరిలో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో యువజన సంఘాల నాయకులు, ప్రజాస్వామికవాదులను పోలీసులు అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు వీఎస్ బోస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ నాయకులను అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ నిర్బంధాలను సృష్టించడం సరికాదన్నారు. కేంద్రంలోని కాషాయ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ లౌకిక విలువలకు తూట్లు పొడిచే వినాశకర చర్యకు పూనుకుందన్నారు. మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్న మోదీ సర్కార్ మరో ముందడుగు వేసి పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని, తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

శంషాబాద్ రూరల్, మార్చి 15: నేటి నుంచి బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది శివరాత్రి ముగిసిన తర్వాత రామంజాపూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఐదు రోజుల పాటు నిర్వహించే వేడుకలను గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకుల సహకారంతో పెద్దఎత్తున నిర్వహిస్తామని చెప్పారు.

నిర్మాణ వ్యర్థాల నిర్వహణపై పకడ్బందీ చర్యలు

- ప్రతి సర్కిల్‌లో ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పాయింట్లు
- నేటి నుంచి గూగుల్ మ్యాప్‌లో సీ అండ్ డీ లొకేషన్

ఎర్రగడ్డలోని యూసుఫ్‌గూడ సీఅండ్‌డీ స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీసీ వేణుగోపాల్‌రెడ్డి

జూబ్లీహిల్స్, మార్చి 15 : భవన, నిర్మాణ వ్యర్థాలు రోడ్ల వెంబడి వేయకుండా జీహెచ్ ఎంసీ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గూగుల్ మ్యాప్‌లో కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ (సీఅండ్‌డీ) స్టేషన్ లొకేషన్‌ను గుర్తించి అక్కడికే నేరుగా భవన నిర్మాణ వ్యర్థాలు తరలించేందుకు మార్గం సుగమం చేస్తున్నారు. ఒక్కో సర్కిల్‌కు కన్‌స్ట్రక్షన్ అండ్ డిమాలిషన్ (సీఅండ్‌డీ) ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పాయింట్లు ఏర్పాటు చేసి వ్యర్థాల తరలింపును మరింత సులువు చేయనున్నారు. ఆయా స్టేషన్లలో ఏజెన్సీ సిబ్బందితో పాటు సీసీ కెమెరాలు సైతం ఏర్పాటుచేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై నిఘా పెట్టనున్నారు. నేటినుంచి సీఅండ్‌డీ స్టేషన్ లొకేషన్‌ను గూగుల్ మ్యాప్‌లో గుర్తించేలా నగర పాలక సంస్థ ఏర్పాట్లు చేస్తుందని జీహెచ్‌ఎంసీ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ శేరిలింగంపల్లి డీసీ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎర్రగడ్డలోని యూసుఫ్‌గూడ సర్కిల్ స్టేషన్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో డీసీ సేవా ఇస్లావత్ ఆధ్వర్యంలో ఏఎంఓహెచ్ డాక్టర్ రవి, ఎన్విరాన్‌మెంట్ స్పెషలిస్ట్ సంతోష్, రాంకీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆస్తిపన్నుపై జీహెచ్‌ఎంసీ ఇస్తున్న వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుని పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డీసీ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్‌లో రూ.23, 66,164 పెండింగ్ బకాయి చెక్కును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31 వరకు అందుబాటులో ఉండే ఓటీఎస్ పథకంతో పాత బకాయిలు పూర్తిగా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కమల్, సిబ్బంది పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్, మార్చి 15

ముఖ్యమంత్రి గారు.. మమ్ములను మరిచారా

1998 డీఎస్సీ క్వాలీఫై అభ్యర్థులు

వయస్సు పై పడుతోంది పోస్టింగ్‌లు ఇవ్వాలంటూ నినాదాలు చేస్తున్న అభ్యర్థులు

ఖైరతాబాద్, మార్చి 15: 2008 డీఎస్సీ పోస్టులను భర్తీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. 1998 అభ్యర్థులను మరిచిపోయారా? అంటూ అభ్యర్థులు ప్రశ్నించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో 1998 డీఎస్సీ క్వాలీఫైడ్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.నర్సింహారెడ్డి, పిట్టల సంజీవ్ మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 1998 నిర్వహించిన డీఎస్సీలో 2వేలకు పైగా అభ్యర్థులు క్వాలీఫై అయ్యారన్నారు. ఉపాధ్యాయుల నియామకాల్లో అధికారులు అనేక అవకతవకలకు పాల్పడి అర్హులైన అభ్యర్థులను పక్కనబెట్టారని అన్నారు. అక్రమ మార్గాల ద్వారా నాన్ లోకల్ వారిని నియమించారని ఆరోపించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తూనే ఉన్నామని, ట్రిబ్యూనల్, హైకోర్టు, సుప్రీం కోర్టులోనూ విజయం సాధించామని అన్నారు. ఇప్పటికే కొందరు చనిపోగా, మరికొందరు రిటైర్మెంట్ వయస్సు దాటిపోయిందన్నారు. 1998 డీఎస్సీ క్వాలీఫై అయినవారికి జీవో నం.27 ద్వారా ఇటీవల ఏపీ సీఎం ఉద్యోగాలు ఇచ్చారని గుర్తుచేశారు. అదే తరుణంలో క్వాలీఫై అభ్యర్థులకు సీఎం రేవంత్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షుడు ఎండీ మహమూద్, సహాయ కార్యదర్శులు బల్‌దేవ్, బి.వెంకన్న, సంయుక్త కార్యదర్శి లతీఫ్‌ఖాన్, ప్రమోద్‌కుమార్, కోశాధికారి శ్రీపతిరావు, కార్యవర్గ సభ్యులు భూపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, కేవీ శర్మ పాల్గొన్నారు.

ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది అవార్డులు

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న మేడవరపు రంగనాయకులు, వెంకటేశ్వర రావు

ఖైరతాబాద్, మార్చి 15 : తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది అవార్డులు అందజేయనున్నట్లు ఆ సంఘాల వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, అనంచిన్ని వెంకటేశ్వరరావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో అవార్డుల బ్రోచర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. అక్షరాన్నే నమ్ముకొని పాత్రికేయవృత్తిలో కొనసాగుతున్న తెలుగు జర్నలిస్టులకు పురస్కారాలు ప్రోత్సాహాన్ని అందిస్తాయన్నారు. దరఖాస్తుల్లో తాము ఎంపిక చేసుకున్న విభాగం పేరుతో తప్పనిసరిగా జతపర్చాలని, ఇతర వివరాలకు www.tjss.co.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామన్నారు. తమ ఎంట్రీలను tjss6602022@gmail.com కు పంపిచాలని, వాట్సాప్ నం.70366 02022లో సంప్రదించాలని కోరారు. సమావేశంలో సంఘం తెలంగాణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గజ్జల శ్రీనివాస్, గాడిపల్లి పరమేశ్వర్, ఉపాధ్యక్షులు మాలి కరుణాకర్, కోశాధికారి కంచుకట్ల ప్రకాశ్, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాస్, పి.శివకుమార్, బాలరాజు పాల్గొన్నారు.

మూత్రపిండాల వ్యాధిపై అవగాహన

ఖైరతాబాద్, మార్చి 15: వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా లక్డీకాపూల్‌లోని గ్లెనిగల్స్ హాస్పిటల్‌లో మూత్రపిండాల వ్యాధులపై అవగాహన నిర్వహించారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ప్రదీప్ దేశ్‌పాండే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఏడాది అందరికీ కిడ్నీ ఆరోగ్యం అనే థీమ్‌ను ప్రకటించిందని, ఆ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కిడ్నీ వ్యాధులపై శ్రద్ధ వహించాలన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ మంచి నీరు తగిన మోతాదులో తీసుకోవడం వల్ల ఈ వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్లు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. 22 OF 2022

Between:
M/s. Margadarsi Chit fund Private Limited., Ramagundam. ...Disputant
AND
K.Phanisumanth & Others ...Opponents

NOTICE

To
O-5 JANGILI MURALI KRISHNA, S/o.SRINIVAS, Flat No.205, A-Block,Nakshathrapride Apartments, Manikonda, Hyderabad.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **18-04-2024** for your appearance.On that day you have to appear in person at **10:30 am** before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR KARIMNAGAR

అభివృద్ధి పనుల్లో అలసత్వం వద్దు

విఠల్‌వాడీలో మురుగునీటి పైపులైన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న మహాలక్ష్మి

హిమాయత్‌నగర్, మార్చి 15: అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో పూర్తి చేయాలని కార్పొరేటర్ జి.మహాలక్ష్మిరామన్‌గౌడ్ నారాయణగూడ జలమండలి అధికారులకు ఆదేశించారు. విఠల్‌వాడీలో జరుగుతున్న మురుగు నీటి పైపులైన్ నిర్మాణ పనులను సక్రమంగా చేయడంలేదని స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో శుక్రవారం డైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించగా అక్కడ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ లేకపోవడంతో వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణలోనే పనులు చేయాలని జలమండలి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి.రామన్‌గౌడ్, మహేశ్, జగదీశ్, జైస్వాల్ పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి

జడ్జీ హేమంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ వనం సంగీత

వెంగళరావునగర్, మార్చి 15 : ప్రతిభ కనబర్చే క్రీడాకారులను జీహెచ్‌ఎంసీ ప్రోత్సాహాన్ని అందించాలని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీతశ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజం వ్యాయామశాల క్రీడాకారులకు క్రీడా పరికరాలు సమకూర్చాలని కోరుతూ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ హేమంత్‌కు ఆమె వినతిపత్రాన్ని అందజేశారు. జిమ్‌కు అవసరమైన వ్యాయామ సామగ్రిని త్వరలోనే పంపిణీ చేస్తామని అధికారులు తనకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. శారీరక దృఢత్వానికి వ్యాయామం దోహదం చేస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపులైన్ పనులు ప్రారంభం

ఖైరతాబాద్‌లోని కట్టగంగమ్మ ఆలయానికి తాగునీటి పైపులైన్ పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ చరణ్, శివలాల్‌యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మారుతినగర్ బస్తీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు మహేశ్‌యాదవ్, ఆలయ చైర్మన్ కె.చంద్రశేఖర్, అంజయ్య, కె.రవి, నర్సింగరావు, ఎం. నర్సింగ్ పాల్గొన్నారు. - ఖైరతాబాద్

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జూబ్లీహిల్స్, మార్చి 15 : యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం ప్రీ ప్రైమరీ విభాగానికి చెందిన యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల వ్యవస్థాపకులు, చైర్మన్ శిరీషశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉషామీనాక్షి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుపై

సీఎంకు లేఖ రాస్తా

- జిల్లా సాధన సమితికి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హామీ

సిటీబ్యూరో, మార్చి 15 (నమస్తే తెలంగాణ): సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన ఉద్యమానికి మద్దతు కోరుతూ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సమితి సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు అయితే ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యే అవకాశం ఉంటుందని, మరింత అభివృద్ధి జరిగి ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్‌యాదవ్, ఉపాధ్యక్షులు శైలేందర్, కృష్ణముదిరాజ్, రవీందర్‌సాగర్, జగదీశ్, అశోక్ తదితరులు ఉన్నారు.

బీసీల సమగ్రాభివృద్ధికి

చొరవ తీసుకోవాలి

హిమాయత్‌నగర్, మార్చి 15 : రాష్ట్రంలోని బీసీల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమన్నారు. ఆయా సంస్థలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. 56 శాతానికిపైగా ఉన్న బీసీలకు అన్నిరంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

'స్వచ్ఛత వైపు ఒక్క అడుగు'

ఇందిరానగర్‌లో స్వచ్ఛత వైపు ఒక్క అడుగు ర్యాలీలో పాల్గొన్న ఏఎంహెచ్‌వో డాక్టర్ రజినీకాంత్

బంజారాహిల్స్, మార్చి 15 : పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతవైపుకు ఒక్క అడుగు' కార్యక్రమాన్ని చేపట్టారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జీహెచ్‌ఎంసీ సర్కిల్-18 ఏఎంఓహెచ్ డాక్టర్ రజినీకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా చెత్తను రోడ్లపై వేయొద్దని, చెత్తాచెదారాన్ని స్వచ్ఛ ఆటోల్లోనే వేయాలని అవగాహన కల్పించారు. బస్తీల్లో స్వచ్ఛతవైపునకు ఒక్క అడుగు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ నాయకులు మోహన్ యాదవ్, బాబాగౌడ్, శంకర్‌తో పాటు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులను ప్రోత్సహించాలి

జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఆహార ఉత్పత్తులు పెంచాల్సిన అవసరం ఉన్నదని, అందుకు రైతులను ప్రోత్సహించాలని నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాల యం ఆవరణలోని రాజేంద్రనగర్ విస్తరణ విద్యాసంస్థ (ఈఈఐ) నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మేలైన యాజమాన్య పద్ధతులు, పంటల వైవిధ్యీకరణ, సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు, విలువ జోడింపు పద్ధతుల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఎఫ్‌పీఓ బలోపేతం చేయడంపై నాబార్డ్ సహాయంతో పీజేటీఎస్‌ఏయూ పరిధిలోని కొనుగోలు దారులు - అమ్మకపు దారుల ఇష్టాగోష్టి జరిపారు. కార్యక్రమంలో డా. వి సుధారాణి, డా.సీమ, డా. నరేందర్‌రెడ్డి, డా. జగన్మోహన్, ఎఫ్‌పీఓలు, శిక్షణ రైతులు , విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. - వ్యవసాయ యూనివర్సిటీ, మార్చి 15

ఓటు వేయించడంలో..

కీలకపాత్ర పోషించాలి

ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఈఆర్వో, డీసీ సేవా ఇస్లావత్

జూబ్లీహిల్స్, మార్చి 15 : విద్యార్థులు తల్లిదండ్రులతో ఓటు వేయించడంలో కీలకపాత్ర పోషించాలని జూబ్లీహిల్స్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, 19వ సర్కిల్ డీసీ సేవా ఇస్లావత్ పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల అంశంపై క్విజ్ పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డీసీ సేవా ఇస్లావత్ మాట్లాడుతూ.. వంద శాతం ఓటింగ్ నమోదులో క్రియాశీలకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు 18 ఏండ్లు నిండగానే ఓటు హక్కు వస్తుందని, తద్వారా ఓటరు చైతన్యం పెంపొందించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వచ్చిన ప్రతిఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనడంతో పాటు అర్హులు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్‌ఓ బాల్‌రాజ్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు తబితజాసన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public are hereby informed that my client **KAMATA RAJENDAR REDDY** S/o. **K YADI REDDY** R/o. House No. 1-3, Sri Ram Nagar, Near Hanuman Temple, Moinabad Mandal, Ranga Reddy Dist, T.S, was in the custody of all the original documents relating to his property i.e., Open Plot, in Survey No 357, Admeasuring 121.00 Square Yards Equivalent to 101.15 Square Meters. Situated at **Attapur** Village, G.H.M.C. Rajendra Nagar circle, Ranga Reddy District, Telangana State, but the **Original Link Sale Deed**, Doct. No. 8035/2012 dt. 21/11/2012, Registered at SRO Rajendranagar., which stands on the name my client **KAMATA RAJENDAR REDDY** been lost/misplaced by while travelling by Bike from Moinabad towards Attapur on 10-02-2024 recently and to that effect my client also made a complaint before police officials.
If any person or person(s) who came across the custody of the said Original Link Sale Deed, Doct. No. 8035/2012 dt. 21-11-2012, Registered at SRO Rajendranagar, be pleased to hand-over to the undersigned or to my client.

Sd/- **K.SATYANARAYANA**
Advocate
Budvel (V), Rajendra Nagar (M). Hyd.
Ph. No. 9440039317

ఉత్తమ ఫలితాలు సాధిస్తే..

బంగారు భవిష్యత్

మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మణికొండ, మార్చి 15: విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చునని వీఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు కొన్ని రోజులుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేస్తున్నారు. శుక్రవారం చివరిరోజు అరటి పండ్లు, హల్దిరాం భేల్ అల్పాహారం అందజేశారు. గోల్డెన్ ఓరియల్ అపార్ట్‌మెంట్ వరిష్ఠ నాగరికుల సంఘం సభ్యులు, స్కైలా గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌వాసులు, ఆల్ కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాల సహకారం అందించారు. నేడు మణికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

సంకల్పయాత్రకు..

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 15: నగరంలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్రకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో డివిజన్ నుంచి బీజేపీ నాయకులు తరలివెళ్లారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన నగరంలోని మిర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్‌రోడ్ వరకు నిర్వహించిన విజయ సంకల్ప రోడ్‌షోకు నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెళ్లారు. కాటేదాన్‌లోని బీజేపీ కార్యాలయంలో నుంచి బస్సులు, కార్లలో రోడ్‌షో కార్యక్రమాన్ని కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

మణికొండ: ప్రధాని మోడీ రోడ్‌షోకు నార్సింగి మున్సిపలిటీ బీజేపీ అధ్యక్షుడు చిక్కిరి భిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రోడ్‌షోకు తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చానాయకులు దుద్దాల లక్ష్మినారాయణ, కార్యవర్గ సభ్యులు నెల్లిపల్లి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఫారం URC-2

చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన [కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374 (b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)కు అనుగుణంగా]

1. **M/s. విధాత కన్సల్టింగ్**, ఒక భాగస్వామ్య సంస్థ, కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద నమోదు కావచ్చునని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయం, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, జిల్లా గుర్గావ్, హర్యానా, ఇండియా-122050 వద్ద రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయబడు ప్రతిపాదించబడినదని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లోని సబ్ సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు వ్యవధమైనది.
2. **కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నాయి :**
   a. **M/s. విధాత కన్సల్టింగ్** (భాగస్వామ్య సంస్థ) యొక్క ప్రస్తుత వ్యాపారాన్ని వ్యాపార సంస్థ ప్రాతిపదికన కొనసాగించడం మరియు నిర్వహించడం.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమొరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని 182/A, లేన్ 7, MLA కాలనీ, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 వద్ద ఆఫీస్ నందు తనిఖీ చేసుకొవచ్చును.
4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాతపూర్వకంగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయం సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నం. 6,7,8, సెక్టార్ 5, IMT మానేసర్, గుర్గావ్, హర్యానా, ఇండియా -122050 వారికి, దాని నమోదిత కార్యాలయం వద్ద కంపెనీకి ఒక కాపీతో మరియు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణ రాష్ట్రం, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ -500068 వారికి ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్క రోజులు (21 రోజులు) లోగా తెలుపవచ్చును.

దరఖాస్తుదారు పేరు: M/s. విధాత కన్సల్టింగ్
సం/- రాజ్‌కుమార్ నర్సయ్య జనగాం, భాగస్వామి
తేది :15-03-2024